06ATP27_06ATP27.qxd 03-10-2023 PM 10:50 Page 1



# అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయించిన జగన్..!

**- చంద్రబాబుకు అవినీతి మరక అంటించే ప్రయత్నం సఫలీకృతం కాదు**

**- ఉరవకొండలో తెలుగుదేశం రిలే నిరాహార దీక్షల్లో పాల ఏకిల సంఘం**



నిరాహార దీక్షల్లో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న పాల ఏకిల సంఘం నాయకులు, కార్యకర్తలు

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి జగన్ అక్రమంగా అరెస్టు చేయించి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేశాడని తెలుగుదేశం పార్టీకు చెందిన పాల ఏకిల సంఘం మండిపడింది. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పాల ఏకిల సంఘం

పార్టీ "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 21వ రోజు మంగళవారం టీడీపీ పాల ఏకిలి సంఘం ఆధ్వర్యంలో మోకాళ్ళపై కూర్చొని వినూత్న నిరసన మధ్య కొనసాగాయి. అంతకు ముందు సంఘం నాయకులు, కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకొని పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల ఏకిల సంఘం నాయకులు మాట్లాడుతూ 42 సంవత్సరాల రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 9 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా సేవలందించిన చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని జగన్ చేస్తున్న ప్రయత్నం ఎప్పటికీ సఫలీకృతం కాదన్నారు. ఆకాశంపై ఉమ్మి వేస్తే తనపైనే పడుతుందని జగన్ త్వరలోనే అనుభవపూర్వకంగా తెలుసుకుంటారన్నారు. తమకు ప్రజాస్వామ్యం, చట్టం, కోర్టులపై పూర్తీ నమ్మకం ఉందని చంద్రబాబు మచ్చలేని నాయకుడిగా జైలు నుండి బయటకు వస్తారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకు తిరుగులేని మెజార్టీ అందించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చేసిన తప్పులకు జగన్ భారీ మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాల ఏకిల సంఘం నాయకులు చింతలనాయుడు, సుధాకర్నాయుడు, పార్టీ నాయకులు రేగటి నాగరాజు, నరిశేటి విజయభాస్కర్, మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, ప్యారం కేశవానంద, వి.సుంకరత్నమ్మ, నెట్టం రాంబాబు, నర్రా కేశన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే జగనన్న ఆరోగ్య సురక్ష.. డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి

**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా, ప్రజలకు ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టారని డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం చెన్నేకొత్తపల్లి గ్రామ సచివాలయం-2 పరిధిలో ఉన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్రెడ్డి ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో 318 మందికి, కంటి పరీక్షలు ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్య వరీక్షలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారిచే పోషకాహార విలువల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ.. ఈ క్యాంపుకి 15 రోజులు ముందు చెన్నేకొత్తపల్లి గ్రామ సచివాలయం-2 పరిధలో ఉన్న ప్రతి ఇంటికీ ఏఎన్ఎం సిహెచ్ఓ ఆశ వర్కర్లు, వాలెంటీర్లు, రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ సర్వేచేసి వారికి టోకెన్ ఇవ్వడం జరిగింది. టోకెన్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఈరోజుచెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకి తీసుకొచ్చి వారికి ఎలాంటి ఆరోగ్యం బాగోలేదో స్పెషల్డాక్టర్స్ద్వారా అన్నిటెస్టులుచేయించి టాబ్లెట్లు, అలాగేస్కూల్ పిల్లలకు కంటి అద్దాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైలవరపు గోవిందరెడ్డి,ఎంపిపి మజ్జిగ అంజలి, కన్వీనర్ గంగిరెడ్డి, నర్సిరెడ్డి, వైస్ ఎంపిపి రాములమ్మ, చెన్నేకొత్తపల్లి సర్పంచు ధనశ్రీ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బొగ్గు కిష్ట, సింగిల్ విండో ప్రెసిడెంట్ దోలా రామచంద్రరెడ్డి, అడిషనల్ డిఎంహెచ్ఓ సిల్వియా సేలమున్, మండల స్పెషల్ ఆఫీసర్ గోపాల్రెడ్డి, ఈఓఆర్డి అశోక్నాయక్, ఎమ్మార్వో సాబుద్దీన్, ఎన్ఎస్గేట్ వైద్య అధికారులు ఉదయ్, రవినాయక్, రోజా, యాసిన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు, నారాయణస్వామి, శ్రీనివాస్రెడ్డి, వాలెంటీర్లు పాల్గొన్నారు.



పోషకాహారంపై మాట్లాడుతున్న నేతలు

# ఇరిగేపల్లిలో మెగా వైద్యశిభిరం

**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇరిగేపల్లి వెల్నెస్ సెంటర్లో మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఈ వైద్యసేవలను అందిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. దాదాపు 200 మంది రోగులకు వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డాక్టర్ గాయత్రితోపాటు మరికొంత మంది డాక్టర్ల బృందం హాజరయ్యారు. ఆసుపత్రి సిబ్బంది, మండల కార్యదర్శి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, ఎంపిడిఓ రవిప్రకాష్, జడ్పిటిసి సుబ్బారావు, ఎఎన్ఎం మంజుళ, వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీనివాస్, వైకాపా మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ నారాయణ, హనుమంతరాయప్ప, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శివానంద

# జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తరమైన కార్యక్రమం

**- ఉచిత వైద్య శిబిరంలో సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ**



ప్రజలకు ఆరోగ్య సురక్ష కార్డులు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకొంటున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప అన్నారు. పట్టణంలోని సచివాలయం-3 పరిధిలోని చౌడేశ్వరి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరంకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు డాక్టర్ శైలజ, రాకెట్ల పీహెచ్సీ వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్నాయక్ సిబ్బంది రిజిస్ట్రేషన్ చేయించుకున్న రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్స చేయించడానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.హరి ప్రసాద్, ఈఓఆర్డీ పి.చంద్రమౌళి, ఎన్నికల విభాగం సీనియర్ సహాయకులు యం.బి.సాయిక్రిష్ణవంశీ, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన ఏవో

**- వేరుశెనగ పంట పొలాలు, పప్పుశెనగ విత్తన పంపిణీ పరిశీలన**

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



రైతులతో కలిసి పప్పుశెనగను పరిశీలిస్తున్న ఏవో జి.శుభకర్

మండల పరిధిలోని మోపిడి, ఆమిద్యాల, రాకెట్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలను మంగళవారం మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో ఈ-పంట నమోదులో భాగంగా ఆర్బీకే సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పప్పుశెనగ విత్తన పంపిణీ ప్రకియను పరిశీలించిన ఆయన ఆయా గ్రామాల పరిధిలోని వేరుశెనగ పంట పొలాలను సందర్శించి వర్షాభావ పరిస్థితులు దిగుబడులపై ఎంత మేర ప్రభావం చూపుతాయని కాయలను పరిశీలించారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ ఈ-పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీని పూర్తీ చేసుకోవాలని సూచించారు. పప్పుశెనగ విత్తన పంపిణీ జరుగుతోందని విత్తనం అవసరమైన రైతులు ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది రామ్మూర్తి, పరిమళ, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



వేరుశెనగ పొలంలో చెట్టుకున్న కాయలను పరిశీలిస్తున్న ఏవో జి.శుభకర్ తదితరులు

# 3 నెలల పెండింగ్ వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించండి

**- ఆర్డబ్ల్యూఎస్ డీఈఈకు విన్నవించిన సీపీడబ్ల్యూఎస్ కాంట్రాకు కార్మికులు**

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

తమకు పెండింగ్లోవున్న 3 నెలల వేతనాలను బ్యాంకు ద్వారా ఇవ్వడంతోపాటు 15 నెలల ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని ఆర్డబ్ల్యూఎస్ (సీపీడబ్ల్యూఎస్) కాంట్రాక్టు కార్మికులు కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్డబ్ల్యూఎస్ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో మంగళవారం కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో డీఈఈ అంజుమన్ సఫ్రీన్కు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సీపీడబ్ల్యూఎస్ఎస్ ద్వారా 8 గ్రామాల నుంచి నీటి సరఫరా పథకాలలో గత 22 సంవత్సరాలుగా ఒకే సంస్థలో ఓ అండ్ యం పద్దతిలో థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థలో పనిచేస్తున్నామని అయితే తమకు ఇప్పటివరకు పీఎఫ్, ఈఎస్ఐగాని, ఆరోగ్య భద్రత ప్రభుత్వం నుండిగాని, కాంట్రాక్టు నుండిగాని ఎటువంటి సౌకర్యం లేదన్నారు. తాము గత రెండు కరోనా సమయాల్లోనూ పనిచేసి కరోనా బారినపడి ఎన్నో అనారోగ్యాలకు గురయ్యామన్నారు. అయితే ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉండి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకున్నామని ఇటు ప్రభుత్వంగాని, అటు కాంట్రాక్టర్గాని మా ఆరోగ్యంను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా బాధతలను దృష్టిలో పెట్టుకొని ఎస్.ఎస్.ఆర్ (పెంచిన కనీస వేతనం) బ్యాంకు ద్వారా ఇప్పించి ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కె.శ్రీనివాసులు, యం.మల్లికార్జున, వై.లక్ష్మినారాయణ, జె.ఉమాపతి పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పూర్వపు విద్యార్థులు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**



ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బొవ్మానవల్లి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పూర్వపు విద్యార్థులు మానవత్వం చాటుకన్నారు. ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శివశంకర్ పూర్వపు విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో చదివి, చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా సహకారాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో ఇలాంటి మంచి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు.

# పెడన సభను అడ్డుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే

**- ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**- చిలకం మధుసూధనరెడ్డి హెచ్చరిక**

**ధర్మవరం టౌన్; అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

వారాహి యాత్రలో భాగంగా క్రిష్ణా జిల్లా పెడనలో జరగనున్న పవన్ కళ్యాణ్ బహిరంగ సభను అడ్డుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెడన బహిరంగ సభను భగ్నం చేసేందుకు కొందరు వైసిపి నాయకులు కుట్రలు పన్నుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అక్కడ అల్లర్లు సృష్టించేందుకు వేల మందిని పెడనకు తరలిస్తున్నట్లు తెలిసిందని తెలిపారు. తమకు ఎవరిపైనా వ్యక్తిగత విభేదాలు లేదని, రాజకీయ విభేదాలేనని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పులివెందుల విష సంస్కృతి తెచ్చేందుకు ముఖ్యమంత్రి యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆరు నెలల తరువాత వైసిపి నాయకులను, కార్యకర్తలను కాపాడేవారు ఉండదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రాన్ని కాపాడాలన్న ఏకైక లక్ష్యంతోనే పవన్ కళ్యాణ్ టిడిపితో కలసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారని ఆయనతెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును పవన్ కళ్యాణ్ బాధ్యతగా తీసుకున్నారని తెలిపారు. వైసిపి తప్ప తమతో కలిసి వచ్చే పార్టీలతో కలుస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అక్రమపాలనపై మేధావులు, ప్రజా స్వామ్యవాదులు మౌనం వీడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కక్షసాధింపు చర్యలు అమలులో భాగంగా 73 ఏళ్ల చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపని సాధించింది ఏమీ లేదన్నారు. జనసేన - తెలుగు దేశం పార్టీ ప్రభుత్వాన్ని జనం ఆహ్వానిస్తున్నారనడానికి చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తున్న జనమే నిదర్శనమన్నారు. అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం ఎక్కడకు పోతోందని, ఇదేనా రాజనీతి అంటూ ఆయన ప్రశ్నించారు. వాపోయారు.

# సమస్యలు పరిష్కారానికి గ్రామ సభలు

**అమరాపురం , అక్టోబర్ 3 ,ప్రభాతవార్త:**

గ్రామాలలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వెల్ఫేర్ అసిస్టెంట్ గౌరమ్మ,సర్పంచ్ గిరియమ్మ ఈరన్న రెవెన్యూ కార్యదర్శి శివన్న పేర్కొన్నారు.మంగళవారం ఆలదపల్లి సచివాయలంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో గిరిజమ్మ ఈరన్న అధ్యక్షతన ప్రారంభమైంది.ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను వార్డు సభ్యులు గ్రామ సభలో చర్చించారు.డ్రైనేజీ శుభ్రపరుచుట,వీది దీపాలు,త్రాగునీరు తదితర సౌకర్యలను ప్రజలకు కల్పించాలని గ్రామాల్లో ఉన్న శ్రీ శనేశ్వర స్వామి దేవాలయంలోని ఆవకఅంలో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని బోరు బావి తవ్వించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మారెమ్మ దేవతకు శ్రీ శనీశ్వర స్వామికి హారతి ఉత్సవాలు

**అమరాపురం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

మండలంలో బసవనపల్లి,కనకనపల్లి,ఆలదపల్లి,కేంకర గ్రామాలలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి,శ్రీ శన్వీర స్వామి దేవాలయం వద్ద మహిళలు హారతులతో డప్పువాయిద్యాలతో పేరవీధులగుండా దేవాలయంవద్ద ప్రదక్షణలుచేసి పూజలునిర్వహించారు.వారివారి ఇండ్లలో తమ బంధువులను, స్నేహితులను పిలిపించి విందు ఏర్పాటు చేశారు.చుట్టూపక్క గ్రామాల నుండి మహిళలు హారతులతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైన్స్ నిర్వహణపై ప్రజాభిప్రాయసేకరణ



సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలంలోని కరిడికొండ గ్రామ శివారులో నిర్వహించనున్న మైన్స్ నిర్వహణపై ప్రజాభిప్రాయం సేకరించేందుకు మంగళవారం ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 4 హెక్టార్ల విస్తీర్ణంలో చేట్టనున్న మైనింగ్పట్ల జాయింట్ కలెక్టర్ కేతన్గార్గ్ ప్రజలతో అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ పాటించాలని, స్థానికులకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్బాషా, ఎఇ కృష్ణారెడ్డి, సర్పంచు రమేష్బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పన్నెండవ పిఆర్సి తక్షణం అమలు చేయాలి

**- వైఎస్ఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు**

**- వైఎస్ఆర్ టిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక**



నాగశేఖర్



శివారెడ్డి

**పెనుకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

పన్నెండవ పిఆర్సి తక్షణం అమలు చేయాలని వైఎస్ఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళశారం వైఎస్ఆర్ టిఎఫ్ పెనుకొండ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బదిలీలు,పదోన్నతులు, క్యాడర్ స్ట్రెంత్ వంటి విషయాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి విద్యాశాఖఅధికారుల దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికికృషి చేస్తున్నామన్నారు. డిఎస్సీ 98 వారిని యంటిఎస్ ఉపాధ్యాయులుగా నియమించుటలో వైఎస్ఆర్ టిఎఫ్కృషి ఉందన్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**పెనుకొండ నూతన కమిటీ ఎన్నిక :** జిల్లా ఉపాధ్యక్షుడు యంవి.కృష్ణారెడ్డి ఎఇన్నకల పరిశీలకులుగా పెనుకొండ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షురాలుగా ఎన్.శారద, అధ్యక్షులుగా ఎన్.నాగశేఖర్, ప్రధాన కార్యదర్శిగా జె.శివారెడ్డి, కోశాధికారిగా ఇ.రాజవర్ధన్రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.రాజేష్నాయక్, జి.సి.వెంకటేషులు, డి.వలీవుల్లా, ఎ.హేమలత, కె.విజయలక్ష్మి, కార్యదర్శిలుగా యన్.విజయ్కుమార్, ఎస్.వెంకటనాయక్, బి.బోగేశ్వరి, ఎస్.పెహబాజ్, భాను, యస్.సత్యవతి, జిల్లా కౌన్సిలర్లుగా కె.శ్రీనివాసులు, జె.జయరామిరెడ్డి, ఎల్.విజయ్కుమార్నాయక్, కె.హనుమంతరెడ్డి, శ్రీనివాసులు, కె.హరిత, ఆడిట్ కమిటీ కన్వీనర్గా మురళీధర్ రెడ్డి, ఆడిట్కమిటీమెంబర్లుగా బి.వరప్రసాద్, బి.నాగేంద్రలు ఎన్నికయ్యారు.

# కక్షసాధింపుతోనే చంద్రబాబు అరెస్టు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల



నిరసన దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మడకశిర మండల పరిధిలోని వైబిహళ్లి గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. మంగళవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



వైసిపి నుంచి టిడిపిలో చేరిన కార్యకర్తలకు పసుపు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మాట్లాడుతూ.. ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనలతో పాలన చేస్తోంది. తప్ప అభివృద్ధి లేదని దుయ్యబట్టారు. చంద్రబాబును కక్షపూరితంగానే అరెస్టు చేశారని, అందుకు కారణమైన ముఖ్యమంత్రి జగన్ బృందానికి మంచి బుద్ది ప్రసాదించాలని, తమ నాయకులు నిర్దోషిగా బయటకు రావాలని దేవున్ని వేడుకున్నట్టు చెప్పారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీకిచెందిన కోటిపల్లి హనుమంతరాయప్ప, వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగు దేశ పార్టీలోకి చేరారు. టిడిపిలో చేరిన హనుమంతరావు వారి అనుచరులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మేము సైతం బాబు కోసం అంటూ ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాలను ప్రతి కుటుంబానికి అందజేస్తు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్మూర్తి, పట్టణ మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, దాసిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, రంగేగౌడ్, నరేష్ కన్నా, సర్పంచు రామాంజినేయులు, ఉపసర్పంచు హర్షవర్దన్రెడ్డి, సీనియర్ నాయకుడు రవీంద్రారెడ్డి, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా, బేగార్లపల్లి రవి, లక్ష్మినరసప్ప, రంగనాథ్, శ్రీనివాసులు, ఆలప్ప, కాంతప్ప, హనుమంతు నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మదేవి ఉత్సవాలు

**బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



దేవిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి

మండల పరిధలో అంకంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా మారమ్మదేవి ఉత్సవం ఆ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మారెమ్మదేవి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దయ వల్ల ఈ రోజు ఈ దేవాలయానికి రావడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని అక్కడికి వచ్చిన భక్తాదులందరినీ మాట్లాడుతూ.. సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రుద్రానంద, ఎంపిటిసి శ్రీనివాసులురెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

**తాడిమర్రి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



జగనన్న సురక్ష కిట్లు పంపిణీ దృశ్యం

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష రోగుల పాలిట శ్రీరామ రక్ష అని స్పెషల్ ఆఫీసర్ పిడి రామాంజినేయులు పేర్కొన్నారు. మంగళవారం చిల్లవారిపల్లి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను వైద్య సేవలను ఉచితంగా అందించారు. 216 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా అందులో 32 మందికి పలు రకాల వ్యాధులను గుర్తించామన్నారు. ఇందులో కంటి చూపు తక్కువగా ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కంటి అద్దాలను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు భాస్కర్రెడ్డి, డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఇఒఆర్డి కామాక్షి, ఏపిఓ సంజీవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉపాధిహామీ సిబ్బంది, సర్పంచు పెద్ద శివారెడ్డి, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగరికతకు ఆనవాళ్లు రహదారులు

**తాడిమర్రి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



రోడ్డునిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

రహదారులు అభివృద్ది చెందినపుడే నాగరికత వెలువరిస్తుందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం తాడిమర్రిలో రోడ్డునిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. మాళ్యవంతం నుంచి తాడిమర్రి మీదుగా పార్ణపల్లి మీదుగా రహదారిని నూతనంగా 8.10 కోట్లతో నిర్మిస్తున్నామని తద్వారా ప్రయాణికులకు వాహన దారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు అధ్వాన స్థితిలో ఉందని గుంతలు ఏర్పడటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న దృష్ట్యా ప్రయాణికుల కోరిక మేరకు ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభం జరుగుతాయన్నారు. అతి తొందరలోనే ప్రయాణికులకు ఈ రోడ్డు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్రెడ్డి, కాంట్రాక్టర్ చెల్లకొండాయిపల్లి అశ్వర్థ, విజయ్భాస్కర్రెడ్డి, తిమ్మారెడ్డి, సాయినాథ్రెడ్డి, బేల్దారి రామాంజినేయులు తదితర వందలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ

**గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో వున్న కృష్ణసాయి ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ జరిగింది. షెట్టర్ పగులగొట్టి అగంతకులు లోనికి చొరబడి క్యాష్ కౌంటర్లోని 5 వేల రూపాయల నగదు చోరీ చేశారు. అయితే ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు - ఎంపీపీ, జడ్పీటిసి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 3, ప్రభాతవార్త : పేద ప్రజల ఇంటి ముందుకే మెరగైన వైద్య సేవలు అందిచాలన్న సంకల్పంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి అందరికీ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పీటిసి కుర్లి దామోదర్‌రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపి, జడ్పిటిసితో పాటు సర్పంచ్ గోవిందు, ఎంపిడీఓ వరలక్ష్మి, తహశీల్దార్ రామనాథరెడ్డి, కార్యదర్శి రామలింగారెడ్డితో పాటు వైసిపి మండల కన్వీనర్లు క్రిష్ణారెడ్డి, రాజునాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు జగన్ సర్కార్ శ్రీకారం చుట్టిందన్నారు. పేదల చెంతకే వైద్యులు వెళ్లి వారి ఆరగ్యో సమస్యలను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన సేవలు పరిష్కరించడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఏపిలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందేలా చర్యలు చేపట్టాం న్నారు. ఈ క్యాంపులో 7 రకాలైన పరీక్షలు నిర్వహించి రోగం ఉన్నట్లు నిర్ధారించబడితే వారికి మెరుగైన వైద్యం అందిస్తారన్నారు. జగనన్న ఓ బిడ్డలా ప్రజలన్ను కాపాడుకుంటున్నాడని జగనన్న మన రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావడం మన అదృష్టం అన్నారు. కనుక ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో అందే వైద్య సేవలు పొందాలని వారు సూచించారు. అనంతరం వైద్య సేవలును ప్రారంభించారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన తిలకించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నారాయణ, భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు జమ్మలమడుగు జానీబాష తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపీపీ, జడ్పీటిసి

## రైతు సంఘం నాయకులు నిరసన

నల్లచెరువు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు అంబెద్కర్ విగ్రహానికి రైతు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ రైతును ఆదుకోవాలని దేశవ్యాప్తంగా బ్లాక్‌డే గా నిరసన తెలుపుతున్నామనీ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉత్తర్‌ప్రదేశ్ లక్కీపూర్ కెరిర్‌లో రైతులు శాంతియుతంగా 13 నెలల పాటు నల్ల చట్టాలకు వ్యతిరేఖంగా నిరసన తెలియజేస్తుంటే కేంద్ర మంత్రి కుమారుడు నిరసన తెలుపుతున్న 6 మంది రైతులపై కారుతో తొక్కి చంపి ఈ రోజుకి సంవత్సరం అవుతున్నా అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ రోజు బ్లాక్ డే దేశవ్యాప్తంగా నిరసన జరుగుతోంది. అందులో భాగంగా ఈ రోజు నల్లచెరువులో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా బీజేపి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు రైతులకు వ్యవసాయ రంగాన్ని రెట్టింపు చేస్తామని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పెట్టుబడి సహాయం 50శాతం ఇస్తామని ఏవైతే వాగ్ధానాలు చేశారో ఇప్పటివరకు నాలుగు సంవత్సరాలు కానున్నా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని, వ్యవసాయ రంగం దిగజారిపోతోందని, వ్యవసాయాన్ని కాపాడుకోవాలంటే సాధన్ కమీషన్ అమలు చేయాలని తెలిపారు.

రాష్ట్ర సియం జగన్ మోహన్‌రెడ్డి రైతులకు పెట్టుబడి క్రింద రూ. 16000 ఇస్తామని చెప్పి ఇప్పుడు దాన్ని రూ. 13000 కుదించారన్నారు. అది కూడా విడతల వారిగా చేస్తున్నారని అది పెట్టబడులో సహాయం కాదని రైతులకు మోటార్లుకు మీటర్లు పెట్టారని ఆ రోజు చెప్పిన వాగ్ధానాల ప్రకారం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని మీటర్లు బిగించారని, ఈ పద్దతిని వద్దని ముందులాగే మాకు విద్యుత్ ఇవ్వాలని, రైతులు వేసిన పంట గిట్టుబాటుధర కల్పించాలని, రైతుల అన్ని రకాల అప్పులు మాఫీలు చేయాలని డామాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, శంకర్‌రెడ్డి, సిఐటియు నాయకులు రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవాని నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

## రూ.90 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

గాండ్లపెంట, అక్టోబర్, ప్రభాతవార్త: గాండ్లపెంట మండలం, సాదుల వాడ్లపల్లి నుండి దేవరపల్లి వరకు 2.2 కిలోమిటర్ల మెరా రూ.90 లక్షల రూపాయలతో నూతనం గా నిర్మించిన తారు రోడ్డును కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంతమైన పాధుల వాడ్లపల్లి దేవరపల్లి గ్రామాలకు ఉపాధి హామి నిధులతో 2.2.కిలోమిటర్లు రూ.90 లక్షల రూపాయలతో మంచి రోడ్డు నిర్మించుకోగలిగామన్నారు.గత దథాబ్దాల కాలం నుండి ప్రజల కారపోకలకు ఇబ్బంది పడేవారని, అత్యవసరమైన 108,104 వాహనాలు కూడా గ్రామాలకు వచ్చేందుకు అవకాశం లేని పరిస్థితి నుండి నేడు మంచి రోడ్డును ప్రజలందరి సహకారంతో నిర్మించుకోగలిగామన్నారు.ప్రజలకు అదిచేస్తాం ఇది చేస్తామని ఆర్బాటాలు పలికి 40 సంవత్సరాల అనుభవం 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన వ్యక్తి తను అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజల సోమ్ము ఏ విధంగా దోచుకోవాలని చూశారే తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. దొంఇని చేప్పుకునే ఒక దోంగ చట్టం ముందు దొరాకాపోయారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు,జడ్పిటిసిలు,వైస్ ఎంపిపిలు,సర్పంచ్‌లు,ప్రజా ప్రతినిదులు, అధికారులు,సచివాలయ కన్వీనర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే న:** గాండ్లపెంట మండలం తుమ్మలబైలు వాలదటీర్ గౌస్‌లాజమ్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొని.వారి అతిథ్యాన్ని స్వీకరించారు.ఎమ్మెల్యే గారితో పాటు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 7వ తేదిలోగా ఈకేవైసి తప్పనిసరి - ఏడిఎ సత్యనారాయణ

నంబులపూలకుంట, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధనియాని చెరువు గ్రామంలో ఈ-పంట నమోదు సూపర్ చెక్‌లో భాగంగా మంగళవారం కదిరి ఏడిఏ సత్యనారాయణ పంట లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ నెల 7వ తేది లోగా నమోదు చేసిన పంటలకు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని, 7వ తేది ఆఖరు తేది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి మరియు అగ్రికల్చర్ అసిసెంట్ నరసింహారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న ఏడిఏ, వ్యవసాయ అధికారులు

## భారీ కర్ణాటక మద్యం స్వాధీనం

కదిరి టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని పాత హరిజన వాడ సమీపంలో విక్రయానికి సిద్దంగా ఉంచిన 1440 కర్ణాటక మద్యం టెట్రాపాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ రామ్మోహన్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మంగళవారం సెబ్ సూపరింటెండెంట్ విష్ణు ఆదేశాల మేరకు తమకు వచ్చిన సమాచారంతో పాత హరిజన వాడలో తనిఖీలు నిర్వహించగా నిజాంవలి కాలనీకి చెందిన గంగాదేవి, పాత హరిజన వాడకు చెందిన షేక్ షాహినాల వద్ద నుంచి టెట్రాపాకెట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పర్చగా 14 రోజులు జుడిషియల్ రిమాండ్ విధించారన్నారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, వెంకటేష్‌నాయక్, బివి.రమణ, సూర్యశేఖర్‌రెడ్డి, శైలజా, శిరీషలు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ మెమోరియల్ టోర్నమెంట్ ఫైనల్స్

అమడగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని కొట్టువారిపల్లి గ్రామంలో బుధవారం వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ మండల టోర్నమెంట్ ఫైనల్స్‌ను నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వాహకులు, యువనాయకులు కొత్తకోట చక్రధర్‌రెడ్డి నేతృత్వంలో ఉదయం 9గంటలకు ఫైనల్ మ్యాచ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గత 20 రోజుల నుండి మండల స్థాయిలో టోర్నీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అమడగూరు టీమ్, ఫ్రెండ్స్ లెవెన్ టీములు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ టోర్నీ తిలకించేందుకు నిర్వాహకులు కొత్తకోట చక్రధర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరవుతారని ఆర్గనైజర్లు హనుమంతరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివ, సూర్య, అశోక్, సులేమాన్, శివశంకర్‌లు తెలిపారు.



కొత్తకోట చక్రధర్‌రెడ్డి

## భగత్‌సింగ్ ఆటో స్టాండ్ ప్రారంభం

కదిరి టౌన్,

సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మున్సిపల్‌పరిధిలోని వీవర్స్ కాలనీలో భగత్‌సింగ్ ఆటో స్టాండ్‌ను సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, మంగళవారం ప్రారంభించారు. వీవర్స్ కాలనీ పిల్లవంక కాలనీల్లో ఆటో స్టాండ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరిగే మంచి చెడు జరిగిన సందర్భాల్లో ఆటో కార్మికులు గుర్తొస్తారన్నారు. 1920 ఎఐటియుసి భారత దేశానికి స్వాతంత్ర్యం కావాలని కోరిన ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. ఎఐటి యుసి పోరాట ఫలితంగా 42 కార్మిక చట్టాలను ఏర్పాటు చేసింద న్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘం నాయకులు, సిపిఐ నాయ కులు ఇషాక్, ఇమ్రాన్, రాజేష్, ఆటో యూనియన్ నాయకులు మధునాయక్, న్యాయ సలహాదారు సురేందర్ చౌదరి, ఉపాధ్యక్షులు గంగరాజు, ఏఐటి యుసి కార్యకర్తలు, నాయకులు ఆటో యూనియన్ నేతలు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ ఆటో స్టాండ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కార్యదర్శి వేమయ్య

## చీకిరేవులపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

అమడగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని చీకిరేవులపల్లి గ్రామంలో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారన్నారు. గ్రామ సచివాలయాల వాలంటీర్లు, ఆశావర్కర్లు, హెల్త్ కార్యదర్శులు ఆయా సచివాయాల పరిధిలో ఇంటింటిని సందర్శించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించే ప్రదేశాల గురించి హెల్త్ క్యాంపుల నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. దాదాపు 200 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఓ మునెప్ప, వైద్యాధికారులు మోనా, ప్రమీల, సిహెచ్ఓ ఫక్రుద్ధిన్, వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి, సర్పంచు సురేందర్‌రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, వైకెపి ఎపిఎం గోపాల్, పంచాయతీ కార్యదర్శి చంద్ర, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కరవు పరిహార పనులు చేపట్టాలంటూ రైతుల ప్రతిఘటన

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; జిల్లా కరవు పరిహార పనులను త్వరితగతిన చేపట్టాలని, పంటలు కోల్పోయిన రైతులకు బీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త పోరాట కర్ణాటక ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు నగరంలో బృహత్ ప్రతిఘటన చేపట్టారు. జిల్లాలోని కంప్లీ, కురుగోడు, సిరుగుప్ప, బళ్లారి తాలూకాల నుంచి వందలాదిమంది రైతులు బళ్లారికి చేరుకొని స్థానిక నారాయణరావు పార్కు నుంచి ఊరేగింపు ప్రదర్శన నిర్వహించారు. జిల్లాధికారి కార్యాలయంలో నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంలో కర్ణాటకప్రాంత రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వి.ఎస్.శివశంకర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. కోస్తా, మలినాడు ప్రాంతాలు మినహా మిగిలిన అనేక జిల్లాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. అటువంటి పరిస్థితిలోనూ కురిసిన కొద్దిపాటి వర్షానికి రైతులు విత్తనం సాగు చేసుకున్నారని, అయితే పంటలు వర్షాభావం కారణంగా ఎండిపోయి రైతులకు నష్టం మిగిల్చిందని చెప్పారు. ఇప్పటికే అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు సాగుచేసిన రైతులకు మొండిచేయి మిగిలిందని, దీనికితోడు భీకర కరవు పరిస్థితి నెలకొనడంతో రైతుల బతుకు అధ్వాన పరిస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-23 సంవత్సరంలో జిల్లాలో సుమారు 76 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, తీవ్ర వ్యవసాయ సంక్షోభం నడుమ జిల్లా రైతుల పరిస్థితి ధీనాతిధీనంగా ఉన్నదని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొనడంలేదని, యుద్ధ ప్రాతిపదికన రైతుల్ని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నదన్నారు. కరవుపీడిత ప్రాంతంగా బళ్లారి జిల్లాను ప్రకటించినా ఇప్పటివరకు కేంద్ర పరిశీలన, అధ్యయన బృందాలు సందర్శించి పంటల నష్టాన్ని అంచనావేయలేదని, కరవు పరిహార కార్యం చేపట్టలేదని ఆరోపించారు. నరేగా యోజన కింద మానవ పనిదినాలు కల్పించి కూలీ కార్మికులకు ఉపాధి ఇవ్వకపోగా, వారంతా తమ ఊర్లు విడిచి వలస వెళ్లే పరిస్థితి దాపరించిందని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం రైతు కూలీ కార్మికుల్ని వలస వెళ్లకుండా వారికి ఉపాధి కల్పించే కార్యం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతుసంఘం-హసీరుసేన జిల్లాధ్యక్షుడు సంగనకల్ క్రిష్ణ, అసుండి లేపాక్షి తదితరులు రైతుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఏఐకేకేఎంఎస్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు నేతృత్వంలో జరిగిన ప్రతిఘటనలో నాయకులు సురేంద్ర, ఉజ్జనయ్యస్వామి, ఈశ్వరప్ప, బసవరాజ్, బసవరాజ్‌స్వామి, నింగప్ప, హరిగినడోణి ఈరన్న, మాబుసాబ్, బసన్న, ఖాదర్‌బాషా, ఉమాపతిగౌడ, ధనరాజ్, యోగరాజ్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాధికారి కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న రైతులు

## ప్రభుత్వ రేషన్‌షాపులో కందిపప్పు ఇవ్వాలి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ రేషన్ షాపుల్లో ప్రతి కార్డుదారునికి గతంలో మాదిరి యదావిధిగా కందిపప్పు ఇవ్వాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిఎస్‌డిటి రాజాకు మంగళవారం సిపిఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ రేషన్‌షాపుల్లో ప్రభుత్వం కందిపప్పు బ్రేక్ వేసిందని దీంతో పేదోడి కంచంలోకి పప్పు కరువైందన్నారు. ఇలాంటి కందిపప్పును ప్రభుత్వం ఏప్రిల్ నుండి నెమ్మదిగా సరఫరా తగ్గించి 15 కార్డుదారులకు మాత్రమే ఇవ్వాలని ఆదేశించిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి కందిపప్పు సరఫరా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. దీంతో జిల్లాలోని డీలర్లు లబోదిబో మంటున్నారన్నారు. రేషన్ షాపుల్లో కిలో కందిపప్పు 67 రూపాయలకు విక్రయిస్తే ప్రస్తుత మార్కెట్‌లో కిలో కందిపప్పు 165 రూపాయల నుండి 173 రూపాయల వరకు వుందన్నారు. రేషన్ షాపుల్లో కందిపప్పు ఆపేయడం వల్ల బయట మార్కెట్‌లో కొనలేని దుస్థితి వచ్చిందన్నారు. కావునా ప్రభుత్వం వెంటనే రేషన్ షాపుల్లో కందిపప్పు కార్డుదారులకు యదావిధిగా పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమ్మైక్య నియోజకవర్గం కార్యదర్శి సూరి, ఏఐటియుసి రమణ, పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజి, శీనా, నాగేంద్ర, రత్నమయ్య, అబ్రహం, నాయక్, సంజన, తదితరులు పాల్గొన్నారు.



సిఎస్‌డిటికి వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

## గృహ నిర్మాణ సంస్థ వారు లబ్దిదారులకు గడువు పొడిగించాలి

పుట్లూరు,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

సొంత స్థలం వుండి అర్హత కలిగి ఇళ్ల మంజూరు కొరకు గృహ నిర్మాణ సంస్థ వారు ఇచ్చిన సమయం చాలా తక్కువ వుందని వారికి గడువు పొడిగించాలని బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ వారు సొంత స్థలం కలిగి గృహ నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి గృహ నిర్మాణ సంస్థ వారు ఇచ్చిన సమయంలో లబ్దిదారులు రేషన్‌కార్డులో ఏవైనా మార్పులు వుండవచ్చు, ఆధార్‌కార్డులో మార్పులు, కొత్తగా పెళ్లయిన జీవిత భాగస్వామి ఆధార్‌కార్డు మార్పులు, జాబ్‌కార్డు తీసుకోవాల్సిన అవసరం వుండవచ్చు, పట్టా కొరకు పొజిషన్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకుని వుండవచ్చు, కావునా లబ్దిదారులకు మరో పది రోజుల సమయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాంరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, ఎస్‌సి మోర్చా మండలాధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు, రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నరసింహ, ఆర్ఎస్ఎస్ చెన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది - జెడ్‌పిటిసి

యల్లనూరు,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. మండలంలో 45 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయి నుండి మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆసుపత్రులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమతి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, డాక్టర్లు లోకేష్‌కుమార్, సాయి, నాగాసాయిశ్రీ, ఎంపిటిసి లక్ష్మీదేవి, సర్పంచు నాగకుమారి, పంచాయతీ కార్యదర్శి మాబు, హెల్త్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి

## యర్రగుంటపల్లిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం

తాడిపత్రిరూరల్,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని యర్రగుంటపల్లిలో గ్రామంలో మంగళవారం రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రతి నెలా ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

పుట్లూరు,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి డిమాండ్ చేశారు. మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లను బిగించే కార్యక్రమాన్ని ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు 200రోజుల పనిదినాలు కల్పిస్తూ రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్‌చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, కుళ్లాయిరెడ్డి, గంగయ్య, నాగేష్, నవీన్‌కుమార్, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి

## రైతులు ప్రభుత్వ పథకాల లబ్దికి ఈకెవైసి తప్పనిసరి

యాడికి అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలో ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష తెలిపారు. మంగళవారం మండలంలోని రాయలచెరువు గ్రామ పంచాయతీ ఆవరణలో పలువురు రైతులతో ఆయన మాట్లాడారు. ఈకెవైసి చేయించుకోకపోతే పంట బీమా, పెట్టుబడి పరిహారం, రైతు భరోసా, సున్నా వడ్డీకి అనర్హులు అవుతారని ఈకెవైసి చేసుకోవడానికి 4వతేదీ వరకు గడువు వుందన్నారు. ఇంకా ఎవరైనా పంట నమోదు చేసుకోకపోతే గడువు లోపు పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## తిమ్మంపల్లి పిహెచ్‌సిలో ఆశాడే కార్యక్రమం

యల్లనూరు,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన ఆధ్వర్యంలో ఆశాడే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను ఆశాకార్యకర్తలకు వివరించారు. ఇందులో భాగంగా ఆశాకార్యకర్తలకు మెడికల్ ఆఫీసర్ ఐడెంటీ కార్డులను పంపిణీ చేశారు. మీటింగ్‌కు హాజరైన వారికి పిహెచ్‌సి సూపర్‌వైజర్స్ తమ సొంత ఖర్చుతో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ దీనాకుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## వలిమా వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వలిమా వేడుకకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వరునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వరునితో రమేష్‌రెడ్డి

## చందన గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

యాడికి,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిటిసి రాగుల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో ఉపయోగంగా వుంటుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఊరు ప్రతి ఇంటిలోని కుటుంబసభ్యులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం వారికి మందులు పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమన్నారు. వైద్యులు, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటేష్, చందన వెంకటరామిరెడ్డి, శివ, నాగరాజు, వైద్యులు శ్రీరామ్ కుమార్, దేవరాజన్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ అలెగ్జాండర్

## అండర్‌డ్రైనేజిలో పూడికతీత పనులు

తాడిపత్రిఅర్బన్,

అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని డ్రైనేజి చాంబర్లలో పేరుక పోయి న పూడికతీతను వెలికి తీసేందుకు కార్మికులను ప్రత్యేకంగా నియమించారు. ఇందు లో భాగంగా పట్టణంలోని భగత్ సింగ్‌నగర్‌లో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. వాటర్‌ట్యాంకు నుండి డ్రైనేజి పూడిక తీత పనులు ప్రారంభ మయ్యాయి. ఆయా పనులను వైఎస్ఆర్ విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు, 25వ సచివాలయం కన్వీనర్ కాశీమనోజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజి చాంబర్లలో వంట పరికరాలు, గ్లాస్‌లు అడ్డుపడడం వల్ల చెత్త పేరుకపోయి డ్రైనేజి చాంబర్లలో నీరు ప్రవహించకుండా అడ్డుపడుతున్నాయన్నారు. కావునా ప్రజలు ఇంటికి సంబంధించిన డ్రైనేజి చాంబర్‌లో కవర్లు, చెట్ల ఆకులు, క్రికెట్ బాళ్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, పొడి చెత్త పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. డ్రైనేజిలో పూడిక తీత పనులకు కంకణం కట్టుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి, యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అండర్‌డ్రైనేజిలో పూడిక తీస్తున్న దృశ్యం

## పంటలు చేతికొచ్చేవరకు హెచ్‌ఎల్‌సీకి నీరు వదలండి - తుంగభద్ర రైతుసంఘం డిమాండ్

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువ పరిధిలో లక్షలాది ఆయకట్టు ఎకరాల భూముల్లో రైతులు వేసుకున్న వివిధ పంటలు చేతికొచ్చేంతవరకు కాలువకు నీరు కొనసాగించాలని, ఎటువంటి పరిస్థితిలోనూ బంద్ చేయరాదని తుంగభద్ర రైతుసంఘం డిమాండ్ చేసింది. హెచ్ఎల్‌సీ కాలువ ఆయకట్టు కింద రైతులు వరి, మిరప, పత్తి, సూర్యకాంతి తదితర పంటలు సాగు చేశారు. ఈ పంటలు పండించేందుకు రైతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని వివిధ బ్యాంకుల్లో ప్రయివేట్ బ్యాంకుల్లో రుణాలు చేసి పంటలు వేసుకున్నారని, పూర్తిస్థాయిలో పంటలు రైతుల చేతికి పంటలు వచ్చేదాకా నీటి సరఫరా నిలిపివేయకూడదని ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిని ప్రస్తుతం జారీలోకి తీసుకురాకూడదని, ఒకవేళ ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి జారీలోకి తెస్తే రైతులు వేసుకున్న పంటలు మొత్తం ఎండిపోతాయని, రైతుల్ని ఆదుకోవాలంటే హెచ్ఎల్‌సీలో నీటి సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర జలాశయంలోనూ ఆశించిన స్థాయిలో నీటి నిల్వ ఉన్నదని, ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తుంగభద్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ జిల్లా మంత్రి బి.నాగేంద్రకు అందజేసిన వినతి పత్రంలో కోరారు. తుంగభద్ర జలాశయం ఐసీసీ సభలో జలాశయం పరిధిలోని అన్ని కాలువలకు నవంబర్ 30వ తేదీ వరకు నీరు వదలాలి. నీటి లభ్యత మేరకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తీర్మానించారని, అయితే ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 55 టీఎంసీల నీరు ఉన్నట్లు, జలాశయం ఎగువ ప్రాంతంలో తుంగా జలాశయం నుంచి 5 వేల క్యూసెక్కుల నీరు నదికి వదలడం శుభదాయకమని దరూరు పురుషోత్తంగౌడ వివరించారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు హెచ్ఎల్‌సీలో నీటి సరఫరా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో తుంగభద్ర జలాశయం ముఖ్య కార్యనిర్వాహక అధికారులు బసవరాజ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీకాంత్‌రెడ్డి, టీబీ బోర్డు, జలాశయానికి సంబంధించిన ఇంజనీర్లతో సభను బళ్లారి జిల్లాధికారి కార్యాలయంలో సభ జరపాలని కోరారు. రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని మంత్రి బి.నాగేంద్ర ఈ సందర్భంలో హామీ ఇచ్చారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.రంజాన్‌సాబ్, కొంచిగేరి దొడ్డమల్లప్ప, కృష్ణానగర్‌క్యారపు శివయ్య, ముష్టగట్టి భూమన్నగౌడ, వై.బూదిహాల్ బసవరాజస్వామి, శ్రీధరగడ్డ వీరన్నగౌడ, సంగనకల్ దొడ్డదాసప్ప, మోకా హొన్నూరు, సన్న అంజినప్ప, కొళగల్ రమేశప్ప తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మంత్రి బి.నాగేంద్రకు వినతి పత్రం అందజేస్తున్న తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ

